01ATP02.qxd:01ATP02.qxd 03/09/22 11:48 PM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 03 సెప్టెంబర్ 2022 పేజీలు : 04

కార్పొరేట్ కార్యాలయాల తరహాలో సచివాలయాలు కనిపించాలి - కలెక్టర్

అనంతపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

గ్రామ/వార్డు సచివాయాల్లో కార్పొరేట్ కార్యాలయాల వాతావరణం కనిపించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. తనిఖీలలో యూనిఫాంలు లేకుండా సచివాలయ సెక్రెటరీలు దర్శనమిస్తున్నారని, ప్రతి ఒక్క సెక్రెటరీ కచ్చితంగా యూనిఫాం ధరించాలన్నారు. మొక్కుబడిగా యూనిఫాం ధరించడం కాకుండా ఆహార్యంలో హుందాతనం ఉట్టిపడేలా సెక్రెటరీలు ఉండాలన్నారు. రోజుకు మూడు సార్లు అటెండెన్స్ తప్పనిసరిగా వేయాలన్నారు. కంసిస్టెంట్ రిథమ్స్ యాప్‌లో ఎప్పటికప్పుడు పాఠశాలల్లో మౌలిక వసతుల వివాదాలు నమోదు చేయాలన్నారు. సచివాలయాల నిర్వహణలో ఉన్నతాధికారులు సైతం జాగ్రత్తలు పాటించాలన్నారు. సెలవులో ఉన్న సెక్రెటరీల స్థానంలో వెంటనే ఇన్‌చార్జ్‌లను నియమించాలన్నారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సచివాలయాల స్థాయిలో 20 లక్షల రూపాయల వరకు చేపట్టగలిగే పనుల అంచనా వివరాలను తయారు చేయాలన్నారు. స్థానిక కలెక్టరేట్ రెవెన్యూభవనంలో స్వచ్ఛ సంకల్పం, జగనన్న శాశ్వత భూ హక్కు, స్పందన కార్యక్రమం, గ్రామ/వార్డు సచివాలయాల నిర్వహణపై ఎంపిడి ఓలు, పంచాయితీ రాజ్ ఇంజీనీర్లు, ఎంఈఓలు, ఈఓఆర్డిలు, డిఎల్పీఓలు, డిఎల్పీఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. స్వచ్ఛ గ్రామాల ఆశయాన్ని నిజం చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు లేని గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కరించి కేంద్రాల నిర్మాణాలు ప్రారంభించాలన్నారు. జగనన్న శాశ్వత భూ హక్కు పథకం కింద చేపడుతున్న రీ సర్వే కార్యక్రమం కోసం సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. స్పందన కార్యక్రమంలో పరిష్కారాలు ఆశించిన స్థాయిలో ఉండటం స్థాయిలో ఉండటం లేదన్నారు. ప్రతి వారం స్పందన కార్యక్రమంలో చెబుతున్నా పిటిషనర్‌తో సంప్రదించకుండా అర్జీలను పరిష్కారం చూపే ధోరణి కనిపిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అటెండెన్స్ తక్కువగా ఉండటంపై ఆందోళన వ్యక్తం ఏశారు. ఈ కార్యక్రమంలో ఆన్సెట్ సీఈఓ కేశవనాయుడు, సిపిఓ ప్రేమ్‌చంద్, జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, డిపిఓ ప్రభాకర్‌రావు, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

మండలమీట్‌లో నాయకులదే హవా

- ఎంఎల్‌సి, ఎంపి సమక్షంలోనే బంధువుల హాజరు - మీట్ నిర్వహణలో అధికారి విఫలం

మండల మీట్‌లో పాల్గొన్న ఎంఎల్‌సి, ఎంపి, అధికారులు , సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న సర్పంచు బంధువు

హిందూపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

హిందూపురం మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి రత్నమ్మ అధ్యక్షతన జరిగింది. మండల మీట్‌లో ప్రజాప్రతినిధుల కంటే అధికారపార్టీకి చెందిన ఇతర నాయకులదే హవా కొనసాగింది. శు క్రవారం జరిగిన మండలస్థాయి సమావేశంలో ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్, ఎంపి గోరంట్ల మాధవ్ సమక్షంలోనే అధికారిక సమావేశానికి సర్పంచుల బంధువులు, కుటుంబసభ్యులు హాజరవడం గమనార్హం. హిందూపురం రూరల్ బాలంపల్లి సర్పంచు జయలక్ష్మి బదులుగా ఆమె బంధువు అశ్వర్థనారాయణరెడ్డి సమావేశానికి హాజరవడమే కాక ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో ఆయన సర్పంచు స్థానంలో సమస్యలపై మాట్లాడడ ం విశేషం. అదేవిధంగా తూముకుంట పంచాయతీకి చెందిన వైకాపా నాయకులు సమావేశానికి హాజరయ్యారు. మండల సర్వసభ్య సమావేశంలో మహిళా ప్రజాప్రతినిధుల స్థానంలో వారి భర్తలు, కుటుంబసభ్యులు, బంధువులు హాజరయ్యారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన మహిళా ప్రజాప్రతినిధులను పక్కన పెట్టి వారి స్థానంలో కుటుంబసభ్యులైన పురుషులదే హవా నడుసో ్తందనడానికి సర్వసభ్య సమావేశమే నిదర్శనంగా నిలిచింది. మండల సర్వసభ్యసమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులను మాత్రమే అనుమతించాల్సి వుంది. హిందూపురం ఎంపిడిఓ నరేంద్ర మండల మీట్ నిర్వహించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపణలు వున్నాయి. ఆయన హిందూపురం ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఇది రెండవ సమావేశం. మొదటి సమావేశంలో కూడా ఇతరులు హాజరయ్యారు. సమావేశ హాల్ మొత ం అధికారపార్టీకి చెందిన నాయకులతో నిండి వుంది. దీనిని చూస్తే ఎంపిడిఓ ఏ స్థాయిలో మండల సమావేశం నిర్వహిస్తారన్నది ఇదే నిదర్శనంగా నిలిచింది. సర ్వసభ్య సమావేశంలో హిందూపురం రూరల్ గ్రామాల సమస్యలపై ఆయా ప్రజాప్రతినిధులు సమస్యలు వివరించగా వెంటనే వాటిని పరిష్కరించాలని ఎంఎల్‌సి అధికారులను ఆదేశించారు. తూముకుంట పంచాయతీలో మధ్యాహ్న భోజనం పథకం అమలులో నిర్లక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని ఎంపిటిసి షమీమ్ సమస్య లేవనెత్తగా పాఠశాలలను తనిఖీ చేసి చర్యలు తీసుకుంటామని ఎంఇఒ గంగప్ప తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ తహశీల్దార్ నాగరాజు, ఇరిగేషన్ డిఇ యోగానంద్, వివిధశాఖల అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

మండలమీట్‌కు హాజరైన నాయకులు వృత్తంలో

కరువు జిల్లా అనంతకు కృష్ణా జలాలు మహానేత వైఎస్ఆర్ చలువ వల్లే సాధ్యమైంది

- మరపురాని మహానేత వైఎస్ఆర్ - వర్ధంతి కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

కరువు జిల్లా అయిన అనంతపురం జిల్లాకు అనంత వెంకటరెడ్డిహంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా కృష్ణా జలాలు ఉన్నాయి అంటే దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చలువ వల్లనే సాధ్యమయ్యాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కొనియాడారు. మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని వైకాపా జిల్లా కార్యాలయంలో శుక్రవారం దివంగత నేత వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య, రాష్ట్రఉర్దుఅకాడమిచైర్మన్ నదీమ్ అహ్మద్, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి,వాసంతిసాహిత్య, పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు పాల్గొన్నారు. అదే విధంగా తపోవనం సర్కిల్‌లో ఉమ్మడి మధన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో, ప్రభుత్వ ఆసుప్తరి వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమాలలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా దివంగతనేత వైఎస్ఆర్ఐదేళ్లపాటు పనిచేసినప్పటికీ ఆయన ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. దేశంలో ఎందరో ముఖ్యమంత్రులుగా పనిచేసినప్పటికీ ప్రజల గుండెల్లో మాత్రం వైఎస్ఆర్ మాత్రమే చిరస్థాయిగా చెరగని ముద్రను వేసుకున్నారని కొనియాడారు. మహానేత వైఎస్ఆర్‌తో కలిసి పనిచేసే తనకు లభించడం అదృష్టంగా భావిస్తానని గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం ఏ పథకం, ఏ కార్యక్రమం కోసం తాను వెళ్లినా ఏనాడూ వై అనకుండా ఎస్ అని ప్రతి పనిని చేసిపెట్టారని గుర్తు చేసుకున్నారు. మహానేత వైఎస్ఆర్ చూపిన మార్గంలోనే నేడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పయనిస్తూ పేదల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ చూపిన మార్గంలో తాము పయనిస్తామని ఎమ్మెల్యే అనంత పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు నేతలు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలకు నేటితో తెరపడుతుందా..?

- టికెట్టు రేసులో ఉన్న "దుర్గం" నాయకులతో టిడిపి కేంద్ర కార్యాలయంలో నేడు కీలక సమావేశం - విజయవాడకు రావాలని ఉమామహేశ్వరనాయుడు,హనుమంతరాయచౌదరి,మోరేపల్లి మల్లికార్జున, రామ్మోహన్‌చౌదరి,మారుతిచౌదరిలకు అభిష్టానం పిలుపు - బలప్రదర్శనకు పలు వాహనాల్లో తరలిన నాయకులు,కార్యకర్తలు

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో రాజకీయం వేడెక్కుతోంది. పార్టీలో మూడు సంవత్స రాలుగా గ్రూపు రాజకీయాలు చేస్తూ, పోటీ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేతలు మాజీ ఎమ్మెల్యే హనుమం తరాయచౌదరి, అయన తనయుడు మారుతిచౌదరి,సీనియర్ నాయకుడు మోరేపల్లి మల్లికార్జున, జడ్‌పి మాజీ ప్రతిపక్షనేత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరిలతో పాటుగా ఇన్‌చార్జి ఉమామహే శ్వర నాయుడును కూడా ఈనెల 3వ తేదిన వియజవాడలో రాష్ట్ర క్రమశిక్షణ-సమన్వయ కమిటీ ముందు హాజరు కావాలని పిలుపురావడంతో స్థానిక తెలుగుదేశం పార్టీలో అసక్తికర చర్చకు తెరలేచింది. అంతేకాకుండా అధిష్టా నం ఎలాంటి నిర ్ణయం తీసుకుంటుందోనని అయా గ్రూపు నాయకుల మద్దతుదారులు కూడా పలు వాహనాలతో విజయవాడకు బయలుదేరి వెళ్లడంతో ఉత్కంఠ కల్గిస్తోంది. మూడేళ్లుగా గ్రూపు రాజకీయాలతో విసిగి పోయిన పార్టీ క్యాడర్ ఎవరి వెంట వెళ్లలేక, నలిగిపోతున్న కార్యకర్తలు మాత్రం పార్టీలో తమ నాయకుడెవరో స్పష్టం చేసా ్తరని ఆశతో ఎదురు చూస్తున్నారు. నేటితోనైనా గ్రూపు రాజకీయాలకు తెరపడుతుందని ఆశాభావంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో కళ్యాణదుర్గంలో రాజకీయాలు పరిశీలిస్తే తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న కళ్యాణదుర్గం నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాల కారణంగా నాయకులు, కార్యకర్తలు గ్రూపులుగా విడిపోయి ప్రతిపక్షంగా తెలుగుదేశం అధికారుపార్టీకి ధీటుగా ప్రజల్లోకి చొచ్చుకొని పోలేక, స్వపక్షంలోనే ప్రతిపక్షంగా నాయకుల మద్య పొడచూపిన విభేదాలు కార్యకర్తల్లోనూ, ప్రజల్లోనూ అయోమయానికి గురి చేస్తుంటే, నాయకులు మాత్రం ఎవరికివారు యమునాతీరేలాగా పోటీ కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీ పరువును దిగజార్చుతున్న వైనాలు అధిష్టానాన్ని కూడా కలవరపెట్టినట్లు తెలుస్తోంది. పలు సందర్భాల్లో పార్టీ అధినేత కలుగచేసుకుని హెచ్చరికలు చేసినా, చీవాట్లు పెట్టినా ఎవరికివారు తగ్గేదేలే అంటూ పోటీ కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ఇటీవల కాలంలో నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో కూడా చంద్రబాబునాయుడు "దుర్గం"నాయకులు క్లాస్ పీకితే అదికాస్త వైరల్‌గా మారి పత్రికల్లో కూడా వార్తలుగా ప్రచురితమైన సంగతి పాఠకులకు విదితమే.పటిష్టంగా ఉన్న కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని కంపు చేసారని, ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు వెసులుబాటు కల్పించేందుకు పెద్దాయన హనుమంతరాయచౌదరికి రాష్ట్ర ఉపాధ్యక్షపదవి ఇచ్చి రాష్ట్రమంతా తిరగమంటే కళ్యాణదుర్గంలో పోటీ కార్యక్రమాలు చేయడాన్ని కూడా తప్పుపట్టినవైనం పాఠకులకు గుర్తుండే ఉంటుంది.



కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ప్రస్తుతం పార్టీ ఇన్‌చార్జిగా మాదినేని ఉమామహేశ్వరనాయుడు కొనసాగుతు ంటే, అయన నాయకత్వాన్ని మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయచౌదరి తనకు టిక్కెట్టు చేజారిన సమయం నుండి వ్యతిరేకిస్తూనే ఉన్నారు.ఎన్నికల సమయంలో ఉమామహేశ్వరనాయుడు, మాజీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మోరేపల్లి మల్లికార్జున, రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరిలు టికెట్టుకోసం యత్నించగా ఉమామహేశ్వరనాయుడును టిక్కెట్టు వరించింది. అయితే గత ఎన్నికల్లో ఉమామహేశ్వరనాయుడు ఓడిపోయారు. దీంతో ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టి పార్టీ అదేశాల మేరకు పార్టీని ముందుకు నడిపిస్తున్నారు. అయితే అయన వెంటనడచిన మోరేపల్లి మల్లికార్జున, కరణం రామ్మోహన్‌లు మరలా ఉమామహేశ్వరనాయుడును రాజకీయంగా వ్యతిరేకించి టిక్కెట్టు రేసులో తాము సైతమంటూ సీనియర్లమంటూ గ్రూపు కట్టి, ఎమ్మెల్యేగా అర్థికంగా బలపడిన హనుమంతరాయచౌదరితో కలసి ఇన్‌చార్జికి వ్యతిరేకంగా పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఇన్‌ఛార్జి బాధ్యతల నుండి తప్పించాలని అధిష్టానం వద్ద పిర్యాదు చేసి గ్రూపు రాజకీయాలను మరింత బలం పెంచారు.విజయవాడకు వెళ్లిన ప్రతి సందర్భంలోనూ ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడుపై పార్టీ అధ్యక్షులు అచ్చెంనాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబుతో పాటు పలువురు రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకెళ్లేవారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే పిలిచినా తన వెంట ఎవరు వచ్చినా, రాకపోయినా ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు మాత్రం పార్టీ అదేశానుసారం పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగిపోతూనే ఉన్నారని అయన వర్గీయులు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల పార్టీ సభ్యత్వంలో 30వేలకు పైగా నమోదు చేసి రాష్ట్రంలో 5వ స్థానంలో ఉన్నట్లు చెబుతున్నారు.పలు సందర్భాల్లో ఉమమహేశ్వరనాయుడు సలహాలను రాష్ట్రవ్యాపితం చేసిన సంఘటనలు చంద్రబాబు దృష్టిలో మంచి గుర్తింపు ఉన్నట్లు చెబుతున్నారు.అంతేకాకుండా అధినేత గ్రూపు రాజకీయాలు తనకు వదలేసి, ముందుకు సాగమన్నట్లు ఇన్‌చార్జికి భరోసా ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఇలాంటి పరిస్థితుల్లో గ్రూపు రాజకీయాలు వద్దని సాక్షాత్తూ అధినేత మందలించినా మార్పు రాకపోవడంతో ఎవరినీ ఏమీ అనలేక, మరే నిర్ణయం తీసుకోలేక రాష్ట్ర అధిష్టానం సహనం వహిస్తున్నట్లు అభిప్రాయపడుతున్నారు. ఇక ఉపేక్షిస్తే పార్టీ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందనే పరిస్థితుల మద్య ఇక తాడోపేడో తేల్చాల్సిందేనని అధిష్టానం కూడా భావిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర క్రమశిక్షణ-సమన్వయ కమిటీ పంచాయతీలో గ్రూపు రాజకీయాలకు తెరపడుతుందని బావిస్తున్నారు. కళ్యాణదుర్గంలో అధికారపార్టీ ప్రజాప్రతినిధి మంత్రిపదవి హోదాలో గడప,గడపకు ప్రభుత్వమనే కార్యక్రమం ద్వారా లబ్దిదారులను నేరుగా కలుసుకుంటూ ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ మాత్రం ఇంకా గ్రూపు రాజకీయాల నడుమ చతికిలపడుతోంది. ఈ నేపథ్యంలో అధిష్టానం త్వరితగతిన గ్రూపు రాజకీయాలకు ముగింపు పలకకపోతే సంస్థాగతంగా బలంగా ఉన్నా, అదికారపార్టీ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉన్నా, రానున్న ఎన్నికల్లో మరోసారి బంగారుపళ్లంలో పెట్టి అధికారపార్టీకి ఇవ్వకతప్పదని తెలుగుదేశం వర్గాలు భావిస్తున్నాయి. మరి విజయవాడలో జరిగే రాష్ట్ర క్రమశిక్షణ-సమన్వయ కమిటీ సభ్యుల పంచాయతీలో కళ్యాణదుర్గం గ్రూపు రాజకీయాలకు తెరపడుతుందని అధికారపార్టీ అగడాలకు నలిగిపోయిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అశతో ఎదురు చూస్తున్నారు. ఏం జరుగుతుందో వేచి చూడక తప్పదు మరి.

ఉరవకొండ వైసీపీలో మూడు ముక్కలాట..!

-మూడు ప్రధాన వర్గాల ఆధ్వర్యంలో వేరు వేరుగా వైఎస్ఆర్ 13వ వర్ధంతి
-నివాళులర్పించిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి, యువనేత వై.నిఖిల్‌రెడ్డి
-వర్గాలు, గ్రూపులతో సతమతమైన సామాన్య కార్యకర్తలు
-అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసుల గట్టి బందోబస్తు

వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

పార్టీ పెద్దలు, ప్రజలు ఆశయాలను తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ముందుకు తీసుకెళుతూ తండ్రిని మించిన తనయుడిగా నేడు పాలన సాగిస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వర్గీయులైన తొలుత మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి విగ్రహంవద్దకు చేరుకోగా అప్పటికే అక్కడున్న పార్టీ ఎవరేమనుకున్నా మాకేం సంబంధంలేదు..మా వర్గాలను, కేడర్‌ను మేము కాపాడుకోవాలన్నట్టుంది ఉరవకొండలో వైసీపీ ముఖ్య నేతల తీరు. నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండలో శుక్రవారం దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి 13వ వర్ధంతిను సైతం ఆ పార్టీకు చెందిన ప్రధాన నాయకులు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి, యువనేత వై.నిఖిల్‌రెడ్డిలు తమ తమ అనుచరులతో వేరువేరుగా తరలివచ్చి క్లాక్‌టవర్ కూడళిలోగల వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. ఎటువంటి శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా ఒక వర్గం తరువాత మరొకవర్గం విగ్రహానికి నివాళులర్పించేలా ఉరవకొండ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామిల నేతృత్వంలో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించగా చూసినవారందరూ ఇదేమి చోద్యమంటూ ఆశ్చర్యానికిగురై చర్చించుకోవడం కనిపించింది. వివరాల్లోకి వెళితే.... నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్ఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కొద్ది సేపటి తరువాత అక్కడికి చేరుకున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, ఆ తరువాత వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి యువనేత వై.నిఖిల్‌రెడ్డితో కలిసి తమ వర్గీయులైన పార్టీ నాయకులు, కార్యకర్తలతోపాటు వైఎస్ఆర్ విగ్రహానికి క్షీరాభిషేకాలు నిర్వహించి గజ మాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దివంగత సీయం వై.ఎస్.రాజశేఖరరెడ్డి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయులని దేవుడిగా కొలవబడుతున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రిగా తక్కువకాలం పనిచేసినా తాను తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ, 108, 104 వాహనాలు, ఫీజు రీయంబర్స్‌మెంట్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లాంటి పథకాలతో చెరగని ముద్ర వేసుకొని గొప్ప దార్శనీకుడిగా, మానవతవాదిగా నిలిచిపోయారన్నారు. ఆయన ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి. పద్మావతి, సర్పంచ్ మీనుల లలిత, మార్కెట్ యార్డు ఛైర్మెన్ బోయ సుశీలమ్మ, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఉరవకొండ, ఆమిద్యాల పీఏసీఎస్ అధ్యక్షులు వడ్ల షేక్షావలి, బి.తేజోనాథ్, ఎమ్మెల్సీ వర్గీయులైన మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ యం.వి.రమణయాదవ్, విశ్రాంత సీడీపీఓ యం.రామాంజినమ్మ, చిన్నముష్టూరు ఎర్రిస్వామి, బ్రహ్మసాయి చంద్ర, బోయ రామాంజినేయులు, బి.విజయ్ కుమార్, కోనాపురం హనుమంతు, జక్కిరెడ్డి, అర్జున్, జిలాన్‌బాషా, భాస్కర్, రఘు, రాష్ట్ర కార్యదర్శి వర్గీయులైన జి.మంజునాథ్‌రెడ్డి, వెంకటరెడ్డి, లోకేష్, పాండురంగ, శ్రీనివాసులు, భీమలింగ, దామోదర్‌రెడ్డి, ఉలిగన్న తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి, వైసీపీ యువనేత వై.నిఖిల్‌రెడ్డి

కోలాహలంగా గణేష్ నిమజ్జనోత్సవం

నిమజ్జనానికి వినాయక విగ్రహాన్ని తరలిస్తున్న దృశ్యం

ఉరవకొండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : వినాయక చవితి పర్వదినం సందర్భంగా పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కొలువు దీర్చిన వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం శుక్రవార ం 3వ రోజు కోలాహలంగా కొనసాగింది. పదుల సంఖ్యలో విగ్రహాలను ఉదయం నుండి సాయంత్రం వరకు మేళతాళాలు, డప్పు వాయిద్యాలు మధ్య రంగులుచల్లుకుంటూ 'జైబోలో గణేష్‌మహారాజ్‌కి జై' అంటూ నినాదా లు చేస్తూ ట్రాక్టర్లు, లారీలు, బస్సులు, ఈచర్‌లు, ఆటోలుపై ప్రత్యేకంగా అలంకరించి వినాయక ప్రతిమలను పెట్టి నృత్యాలు చేస్తూ ఊరేగింపులు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. లత్తవరం, చిన్నముష్టూరువద్ద హంద్రీనీవా కాలువ, మోపిడి తదితర ప్రాంతాల్లో హెచ్‌ఎల్‌సీ కాలువలు, పీఏబీఆర్, ఎంపీఆర్ కాలువల్లో విగ్రహాలను నిమజ్జనం చేశారు. కాగా విగ్రహాల ఊరేగింపుకు ముందు ఉత్సవ సమితులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిమజ్జనోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ విహారినాథ్, రూరల్ సీఐ బి.శేఖర్‌ల ఆధ్వర్యంలో ఎస్ఐ టి.పి.వెంకటస్వామి సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు.

పేకాట స్థావరంపై పోలీసుల మెరుపుదాడి

-ఏడుగురు అరెస్టు, రూ.51,480 నగదు స్వాధీనం

ఉరవకొండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : పట్టణంలోని పాత స్టేట్ బ్యాంకు భవనానికి సమీపంలోని ఒక నూతన భవంతిలో జరుగుతున్న పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడిచేసి ఏడుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 51,480 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. కచ్చితమైన సమాచారంతో అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్, రూరల్ సీఐ బి.శేఖర్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామితో కూడిన బృందం పేకాట స్థావరంపై దాడి చేసినట్లు సమాచారం. అయితే పట్టుబడిన వారిలో పట్టణానికి చెందిన ఇద్దరు ప్రముఖులు ఉండటంతో వారిని మినహాయించి ఏడుగురికిపై కేసు నమోదు చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ విషయమై అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్‌ను 'ప్రభాతవార్త' పలుకరించగా దాడిచేసి నగదు స్వాధీనం చేసుకున్నది వాస్తవమన్నారు.

దాత ఇంటి స్థలాలిచ్చారు..పొజీషన్ సర్టిఫికేట్లిస్తే ఇల్లు కట్టుకుంటాం..!

-తహశీల్దార్‌కు విన్నవించిన మైలారంపల్లి గ్రామ ప్రజలు

తహశీల్దార్ ఎస్.బ్రహ్మయ్యకు విన్నవిస్తున్న మైలారంపల్లి గ్రామవాసులు

ఉరవకొండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : దాత వయ్యావుల శ్రీనివాసులు ఎంతో ఉదాత్తంగా 168 మందికి గ్రామంలో ఒక్కొక్కరికి 2.5 సెంట్ల చొప్పున తన సొంత భూమిలో ఇంటిస్థలాలు ఇచ్చి రిజిస్ట్రేషన్ కూడా చేయించారని ప్రభుత్వం ద్వారా పొజీషన్ సర్టిఫికేట్లు ఇస్తే ఆర్డీటీ సంస్థ ద్వారా ఇల్లు నిర్మించుకుంటామని మండల పరిధిలోని మైలారంపల్లి గ్రామానికి చెందిన పేదలు తహశీల్దార్ ఎస్.బ్రహ్మయ్యను కలిసి శుక్రవారం విన్నవించారు. ఉదయం ఉరవకొండకు వచ్చిన లబ్ధిదారులైన మహిళలు మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు విలేఖరులతో మాట్లాడుతూ పొజీషన్ సర్టిఫికేట్లు ఉంటే తమందరికీ ఇల్లు నిర్మించి ఇవ్వడానికి ఆర్డీటీ సంస్థ సిద్ధంగా ఉందన్నారు. పొజీషన్ సర్టిఫికేట్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తుండటంతో ఇల్లు కట్టుకోలేకపోతున్నామని వాపోయారు. గ్రామంలోని పీఏబీఆర్ నీరు చేరుతుండటంతో బిక్కుబిక్కుమనాల్సి వస్తోందని దాత ఇచ్చిన స్థలంలో ఇల్లు నిర్మించుకుంటే నిర్భయంగా ఉండగలుగుతామన్నారు. కాగా పునాదులు వేసుకుంటేనే పొజీషనల్ సర్టిఫికేట్లు ఇవ్వగలమని తహశీల్దార్ వారితో చెప్పినట్లు తెలిసింది.

రైతు నిరసనతో సీపీడబ్ల్యూ స్కీమ్‌కు ఆగిన విద్యుత్ సరఫరా..!

-రైతుతో కొనసాగుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల చర్చలు

రైతు పొలంలో కిందకు వేలాడుతున్న 24 గంటల విద్యుత్ సరఫరా సీపీడబ్ల్యూఎస్ ప్రత్యేక లైన్ తీగలు

ఉరవకొండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : తన అనుమతి లేకుండా వ్యవసాయ భూమిలోంచి లాగిన 33కేవీ విద్యుత్ లైన్‌ను తొలగించాలని బాధిత రైతు శివరాజు విద్యుత్ తీగలను షాట్ చేసిన ఫలితంగా నింబగల్లు గ్రామం వద్దగల సీపీడబ్ల్యూ స్కీమ్ పంప్‌హౌస్‌కు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వివరాల్లోకి వెళితే...మూడేళ్ల క్రితం ఆర్‌డబ్ల్యూఎస్ సీపీడబ్ల్యూ స్కీమ్ కోసం విద్యుత్‌శాఖ ఉరవకొండ నుండి 33కేవీ ప్రత్యేక విద్యుత్ లైన్‌ను రైతు పొలం గుండా పంప్‌హౌస్ వరకు లాగింది. అయితే కొన్ని రోజులకే విద్యుత్ తీగలు కిందకు వేలాడటంతో బాధిత రైతు శివరాజ్ నాటి నుండి నేటి వరకు కూడా వ్యవసాయ పనులకు అడ్డు వస్తున్న తీగలను తన భూమిలోంచి తొలగించాలని విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్ స్థానిక అధికారులు మోదలు జిల్లా అధికారులను కలిసి విన్నవిస్తూ వచ్చాడు. అయినా ప్రయోజనం లేకపోగా ఇటీవల విద్యుత్ తీగలు మరింత కిందకు జారిపోయి నేలకు కేవలం 2,3 అడుగుల ఎత్తుకు పడిపోవడంతో భూమిలోకి అడుగుపెట్టలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో శుక్రవారం మధ్యాన్నం బాధిత రైతు విద్యుత్ తీగలను షాట్ చేయడంతో సీపీడబ్ల్యూ స్కీమ్ పంప్‌హౌస్‌కు విద్యుత్ సరఫరా ఆగిపోయింది. హెచ్‌ఎల్‌సీ కాలువ నుండి సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకు, వాటి నుండి ఉరవకొండ పట్టణంతోపాటు మరో 7 గ్రామాల నీటి సరఫరా సైతం నిలిచిపోయింది. తమకు కొంత సమయమివ్వాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు రైతుతో జరిపిన చర్చలు విఫలమయ్యాయి. రైతు శివరాజ్ మాట్లాడుతూ తనకు ఎలాంటి పరిహారం అవసరంలేదని విద్యుత్ లైన్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తున్నాడు.

పొలంబడి కార్యక్రమం తనిఖీ చేసిన ఏడిఓ చంద్రనాయక్

రైతులకు వరి మాగానిపై అవగాహన కల్పిస్తున్న ఏడిఓ చంద్రనాయక్

బొమ్మనహాళ్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : మండల పరిధిలోని గోనేహాళ్ గ్రామంలో శుక్రవారం పొలంబడి కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు రైతులతో ముఖాముఖిగా మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ క్రాప్ బుకింగ్ సెప్టెంబర్ 10వ తేదిలోపు పూర్తి చేసుకోవాలని రైతులను కోరారు. వరి మాగానిలో జింకు లోపం రాకుండా ప్రతి ఎకరాకు 25 కెజిల జింక్ సల్ఫేట్ వాడాలని రైతులు అప్రమత్తంగా ఉండి పంట పొలాలకు సంబంధించిన సమాచారం, ఆర్‌బికెలో పొలాలసమస్యలను అధికారులకు వివరించి పరిష్కారం తెలుసుకోవాలన్నారు. కొంత మంది రైతులు పీఎం కిసాన్ డబ్బులు ఖాతాల్లో జమా కాలేదని, ఇన్‌పుట్ సబ్సిడి రాలేదని, వరి ధాన్యంకొనుగోలు చేసిమిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరారు. ఈ క్రాప్ బుకింగ్ చేయకపోతే వరి ధాన్యం కొనుగోళ్లు, ఇన్‌పుట్ సబ్సిడి, పిఎం కిసాన్, ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందవని తెలియజేశారు. ఇకవైసి తప్పనిసరి చేయడానికి సెప్టెంబర్ 7 వరకు ప్రభుత్వం గడువు పెంచిందని ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగంచేసుకోవాలని వారుకోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రాయదుర్గం ఏడిఏ లక్ష్మినాయక్, మండల వ్యవసాయ అధికారి భాషా, ఎంఎఏలో, ఏఈఓలు, ఎంపిఇఓలు, రైతులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం తహశీల్దార్ కార్యాలయంకు ట్రైనీ డిప్యూటీకలెక్టర్ నాగజ్యోతి

ట్రైనీ కలెక్టర్ నాగజ్యోతి

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 02 ప్రభాతవార్త,: మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంకు శుక్రవారం ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ డి నాగజ్యోతి తహశీల్దార్ బాలకిషన్‌ను కలిసారు అనంతరం రెవెన్యూపై అవగాహన ట్రైనింగ్‌కోసం నాలుగువారాలపాటు ఇక్కడకువచ్చి రెవెన్యూపై అవగాహన కల్పించుకోనేందుకు వచ్చినట్టు తహశీల్దార్ తెలిపారు

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

-మరొక వ్యక్తికి తీవ్రగాయాలు -ఆమిద్యాల సచివాలయంవద్ద ప్రమాదం

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లోకేష్. ఇన్‌సెట్‌లో లోకేష్ (ఫైల్‌ఫోటో), తీవ్రంగా గాయపడిన నరసింహులు

ఉరవకొండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంవద్ద గురువారం రాత్రి ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో మోపిడి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ బోయ భీమేష్ (26) మృతి చెందగా ఆదే గ్రామానికి చెందిన నరసింహులు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...మోపిడికి చెందిన భీమేష్ నరసింహులుతో కలిసి తన ద్విచక్రవాహనంలో ఆమిద్యాల గ్రామం నుండి స్వగ్రామం మోపిడికి బయలుదేరారు. అయితే వారి వాహనం గ్రామ నూతన సచివాలయంవద్దకు రాగానే ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం బలంగా ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో ఇరువురూ ఒక్కసారిగా ఎగిరి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు వారిని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు ఇరువురిని జిల్లా కేంద్రానికి మెరుగైన చికిత్సకై తరలించారు. అయితే భీమేష్ పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో అతన్ని కర్నూల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. దీంతో మృతదేహాన్ని ఉరవకొండ ఆసుపత్రికి తరలించారు. మృతుడు భీమేష్‌కు భార్య లక్ష్మి, ఇద్దరు కుమార్తులు వర్ష, అంజలి, 8 నెలల వయసుగల ఉదేష్ ఉన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మృతదేహంవద్ద భార్యా పిల్లలు బోరున విలపించడం అందరినీ కలిచివేసింది. పోలీసులు ఘటన కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పీయం కిసాన్‌కోసం ఈకేవైసీ చేయించుకొండి ఏఓ సరిత

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 02 ప్రభాతవార్త, : మండలవ్యాప్తంగా 6036 మంది ఈకేవైసీ చేయించుకోవాలని ఏఓ సరితా ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.పీయం కిసాన్ పథకంకింద అర్హత పొందాలంటే ప్రతి ఒక్కరికి ఈకేవైసీ తప్పనిసరి అని ఏఓ సరిత అన్నారు.మండలవ్యాప్తంగా 6036 మంది రైతులు ఈకేవైసీ చేయించుకొని పీయం కిసాన్ పథకంకు అర్హత పొందుతారని తెలిపారు,ఈకేవైసీ కానివారి జాబితాను సచివాలయంలో ప్రదర్శించామని రైతులు గమనించి ఈకేవైసి మీసేవాలో లేదా సచివాలయంలో చేయించుకోవాలని తెలిపారు

మహానేతకు ఘననివాళులు అర్పించిన వైసీపి నాయకులు

వైయస్ విగ్రహానికి పూలమాలవేస్తున్న వైసీపి నాయకులు

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 02 ప్రభాతవార్త, : మహానేత పేదలపాలిట పెన్నిది డాక్టర్ వైయస్ రాజశేకర్‌రెడ్డి గారి 13 వర్ధంతి సందర్భంగా మండల కన్వినర్ బసవ రాజు అధ్వర్యంలో మండల కేంద్రంలోని వైయస్ విగ్రహం కు మండలనాయకులు పూలమాలవేసి మహానేతకు ఘననివాళులు అర్పించారు.అనంతరం ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి మాట్లాడుతూ మహానేత మనమధ్యలేకపోయినా ప్రతిఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.అనంతరం జడ్‌పిటీసి ప్రభావతి మాట్లాడుతూ పేదల పెన్నిది పేదల మనసు గెలుచుకొన్న నాయకుడు మన రాజశేకర్‌రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడిసీసిబాయంక్ డైరెక్టర్ రామాంజినేయులు,రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి,వీరశైవ లింగాయత్ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి,పాలబండ్ల చంద్రశేకర్,ఎంపిటీసి నాగలక్ష్మి,యస్‌సియల్ దేవీపుత్ర,ఏసఫ్,తిమ్మారెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు

ఘనంగా వినాయక నిమజ్జనం

నిమజ్జనానికి తరలివెళుతున్న గణనాథులు

గుత్తి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : గుత్తి, గుత్తిఆర్‌ఎస్‌తో పాటు గ్రామీణ ప్రాంతాల్లో శుక్రవారం వినాయక నిమజ్జనం కార్యక్రమం కన్నులపండువగా

జిల్లా ఎస్‌పి స్వయంగా నిమజ్జనం చేస్తున్న దృశ్యం

ఘనంగా జరిగింది. అధికారికంగా 133 విగ్రహాలు ఏర్పాటు కాగా అనధికారికంగా వెరసి దాదాపు 160పైగా విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై భక్తుల జనసందోహం నడుమ ఉరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు. పోలీసులు, అధికారులు నిర్దేశించిన మేరకు ఆయా ప్రాంతాల వారు తురకపల్లిరోడ్డులోని కుంటల్లో, సూరసింగనపల్లి చెరువులో విగ్రహాలను నిమజ్జనం చేశారు. నిబంధనల మేరకు డిజె నిషేధించారు. భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాగా పట్టణంలో జరిగిన నిమజ్జన కార్యక్రమాన్ని జిల్లా ఎస్‌పి డాక్టర్ పక్కీరప్ప పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా గణేష్ విగ్రహాన్ని చెరువులో వేసి నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు శ్రీనివాసులు, మురారిరావు, సిబ్బంది శాంతిభద్రతలను పర్యవేక్షించారు.

ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

శెట్టూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను శెట్టూరు మండల వ్యాప్తంగా అభిమానులు, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో వైఎస్ఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను, ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. అందులోభాగంగా మండల కేంద్రంలోని జడ్పిటిసి కె.మంజునాథ్, మండల ఎంపిపి లక్ష్మిదేవి సోమనాథ్‌రెడ్డిలు వైఎస్ఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

వైఎస్ఆర్‌కు నివాళులు అర్పిస్తున్న వైకాపా నాయకులు, కార్యకర్తలు

ఘనంగా వినాయక నిమజ్జనం

ఊరేగింపుగా వెళ్తున్న వినాయకుడు

బొమ్మనహాళ్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : మండల పరిధిలోని పలు గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను భక్తులు మూడు రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు, గీతాలాపనలు నిర్వహించి శుక్రవారం గ్రామ పుర వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి తుంగభద్ర హెచ్‌ఎల్‌సీ కాలువ, వేదావతి నదిలో నిమజ్జనం నిర్వహించినట్లు ఆయా గ్రామాల వినాయక విగ్రహ కమిటీ నేతలు తెలిపారు. స్వామివారి నిమజ్జనం సందర్భంగా భక్తులు మేళ తాళాలు, బాణా సంచాలు, తప్పెట్లు, డ్రమ్స్ మోతలతో ఊరేగింపు నిర్వహించినట్లు స్థానికులు తెలిపారు. నిమజ్జన కార్యక్రమానికి రాయదుర్గం సిఐ యుగంధర్ ఆధ్వర్యంలో గట్టి బంధోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై శివ తెలిపారు.

వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఘనంగా నివాళులు

వైఎస్ఆర్ కంచు విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పిస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : మండల పరిధిలోని గోనేహాళ్, ఉద్దేహాళ్, గోవిందవాడ, బొమ్మనహాళ్, గ్రామాల్లో గల వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామాలలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సమైక్యాంధ్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయా గ్రామాల్లోని పేదలకు పాలు, బ్రెడ్లు, అన్నదానం నిర్వహించినట్లు వైఎస్ఆర్ అభిమానులు తెలిపారు. అనంతరం వైఎస్ఆర్ సిపిసీనియర్ నాయకులు ఎల్.లోకేష్, చంద్రశేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ.. నిరుపేదల గుండెల్లో కొలువైన దేవుడు వైఎస్ఆర్ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన అపర భగీరథుడు, ఆరోగ్యశ్రీని ఉచితంగా ప్రజలకు అందించిన ఘనుడు పేదల పాలిట పెన్నిధి, ప్రస్తుతం మన మధ్య లేకపోయినా అందరి గుండెల్లో ఉన్న మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంపిపి యు.పద్మ, జడ్పిటిసి నీలవేణి, వైస్ ఎంపిపి కందేపల్లి రమేష్, మండల కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ మహబూబ్‌బాషా, జిల్లా స్టీరింగ్ కమిటీ మెంబర్ వన్నల్లి రామాంజినేయులు, ఉప సర్పంచు తిప్పేస్వామి, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు దర్గాహోన్నూరు రామకృష్ణ, మనోహర్‌శెట్టి, కోటేశ్వర్‌రెడ్డి, అరెసముద్రం లక్ష్మినారాయణ, ఉద్దేహాళ్ వన్నూరుస్వామి, గోనేహాళ్ వెంకటాక్షిపతిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నాగభూషణం, ఆనంద్‌రెడ్డి, దేవన్న, ఆంజినేయులు, సర్పంచులు పరమేశ్వర, అరెసముద్రం తిప్పేస్వామి, కృష్ణ, గాదిలింగ, ముక్కన్న, వైఎస్ఆర్ కుటుంబసభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అడ్డగోలుగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు

సమావేశంలో మాట్లాడుతున్న జగదీష్

గుంతకల్లు టౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చుతూ అడ్డగోలుగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు జగదీష్ అన్నారు. రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ దేశంలో విచ్ఛిన్నకర శక్తిగా యదడానికి బిజెపి ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. శుక్రవారం స్థానిక ఏర్పాటు చేసిన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బిజెపి మునిగిపోయే నావలాంటిదని ఆ పార్టీతో చంద్రబాబు చేతులు కలిపేందుకు సిద్ధంగా వున్నాడన్న వార్తలు వస్తున్నాయన్నారు. చంద్రబాబు వారితో చేతులు కలపకుండా సెక్యులర్ పార్టీలతో చేతులు కలపాలని సూచించారు. మోడి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను అమ్ముకుంటూ బ్లాక్‌మెల్ రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. బిజెపి వ్యతిరేక శక్తులను ఏకం చేయబోతున్నామని ఆయన పేర్కొన్నారు. అక్టోబర్ 14 నుండి 18 వరకు విజయవాడలో జరగనన్న జాతీయ మహాసభల వేదికగా కార్య క్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 30 దేశాల కమ్యూనిస్టు నాయకులు మహాసభల్లో పాల్గొంటారని ఆయన తెలియచేశారు. అనంతరం మహాసభలకు సంబంధించి గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గసభ్యులు గోవిందు, నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ కార్యదర్శి గోపినాథ్, మండల కార్యదర్శి రాముర్రాయల్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన మునిసిపల్ అధికారులు

-నాకేంటి సంబంధం అన్న చందంగా 8 వార్డు కౌన్సిలర్ తీరు

వార్డు కౌన్సిలర్‌తో వాదిస్తున్న ప్రజలు

రాయదుర్గంటౌన్, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త) : పట్టణంలోని 8 వార్డులోని డ్రైనేజీ కాలువలు అస్తవ్యవస్తంగా ఉన్నాయంటూ మునిసిపల్ అధికారులకు ఎన్ని మార్లు విన్నవించినా ఏమాత్రం స్పందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని డ్రైనేజీ కాలువలు చెత్తాచెదారంతో నిండిపోయి ఉన్నా అటువైపు కన్నెత్తి కూడా చూడలేని వార్డు ప్రజలు మండిపడ్డారు. డ్రైనేజిల్లో నీరు నిండిపోయి మరుగుదొడ్లు నిండిపోయ్యాయి గుంతల్లో దోమలు వ్యాప్తి చెంది విషజ్వరాల భారీన పడుతున్నామని విన్నంచినా అధికారులు అటువైపు ఎన్నేతి కూడా చూడలేదని వార్డు ప్రజలు ఆక్రోశం వ్యక్తం చేశారు. ఇక 8వ వార్డుకౌన్సిలర్ ప్రజా సేవ చేయకుండా స్వలాభం కోసం తన సొంత పనులు చేసుకుంటున్నారని.. డ్రైనేజి సమస్యల పరిష్కరించాలని అడిగితే నా ఇష్టం వచ్చినప్పుడు చేస్తా.. చెప్పింది వినాలని అంటూ ప్రజలను దబాయిస్తున్నాడని వార్డు ప్రజలు కౌన్సిలర్‌తో వాగ్వివాదానికి దిగారు. ఎందుకు వార్డు కౌన్సిలర్ నీవు దండగ, నీకు ఓట్లు వేసి బుద్ధి పొరపాటు అయిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : పట్టణంలో శుక్రవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి వేడుకలను శుక్రవారం వైకాపా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీచౌక్ వద్ద వున్న ఆయన విగ్రహానికి అలాగే గుత్తిఆర్‌ఎస్‌లోని చంద్రప్రియనగర్‌లోని ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పేదల పక్షపాతి, విద్య, వైద్యరంగాల్లో ఆయన చేసిన కృషి రాష్ట్రస్థాయిలో నిలిచిపోతుందని పలువురు పేర్కొన్నారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎంపిపి విశాలాక్షి, వైకాపా మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, వైస్‌చెర్మన్లు పద్మలతారెడ్డి, వరలక్ష్మి, కౌన్సిలర్లు వరదరాజులు, ఫారుక్, సులోచన, లక్ష్మీదేవి, సుజాతమ్మ, జిల్లా నాయకులు రాజ్‌కుమార్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సివి రంగారెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, నూర్‌నాయక్, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్, నిర్మలారెడ్డి, బూత్‌కన్వీనర్ రంగస్వామి, పాల్గొన్నారు.

పథకాల పంపిణీ పత్రాలు లేనికారణంగా ఎమ్మెల్యే ప్రోగ్రాం వాయిదా

-గోరంట్ల సర్పంచుకు అవగాహన లేకుండా ప్రోగ్రాం ఫిక్స్ చేశారు..వైస్ ఎంపిపి

ప్రకటన విడుదల చేసిన వైస్ఎంపిపి (ఫైల్‌ఫోటో)

గోరంట్ల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇదివరకు అందించిన సంక్షేమ పథకాల పత్రాలు సకాలంలో ముద్రకాని కారణంగా శనివారం గోరంట్లలో నిర్వహించనున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వాయిదా వేయడం జరిగిందని మండల వైస్ఎంపిపిలు రామలక్ష్మమ్మ, కురబ సత్యనారాయణలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఎంపిటిసి పరిధిలో ఎమ్మెల్యే శంకర్‌నారాయణ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మాకు ఏమాత్రం సమాచారం లేకుండా ఖరారు చేశారని అయితే సచివాలయం-1, 5 పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఇంటింటికి ఏఏ పథకాలు అందించారన్న వాటిపై ప్రభుత్వం ముద్రించి పంపిణీ చేస్తున్న పుస్తకాల ముద్రణ పూర్తి అయి రాకమునుపే ఈ కార్యక్రమాన్ని చేయాలనుకోవడం సరైందికా

03ATP02.qxd:03ATP02.qxd 03/09/22 11:46 PM Page 1

శ్రీశంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్

అనంతపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక శ్రీశంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ విభాగంలో అధ్యాపకులుగా పనిచేస్తున్న కె.వెంకటేశ్వరులకు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రామ కృష్ణనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటేశ్వర్లు హైదరాబాద్ లోని ఇంగ్లీష్ పారిస్ లాంగ్వేజెస్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రమాదేవి పర్యవేక్షణలో ఏ క్రిటికల్ స్టడీ ఆఫ్ నావల్స్ ఆఫ్ గేమ్స్ గురి అనే అంశంపై అతడు చేసిన పరిశోధనకు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పిహెచ్‌డి డాక్టరేట్ ప్రధానం చేసిందని ఆయన తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానంలో పరిశోధన కూడా ఒక భాగం చేశారని, దీనిలో తమ కళాశాల అధ్యాపకులు పరిశోధనకు అధికప్రాధాన్యత ఇస్తున్నారని, తమ కళాశాలలో ఎక్కువ మంది అధ్యాపకులు డాక్టరేట్ పొందిన వారు ఉన్నారన్నారు. ఈ సందర్భంగా డాక్టరే ట్ పొందిన వెంకటేశ్వర్లు కళాశాల కరస్పాండెంట్ కెసి హరికుమార్ కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. తమ కళాశాల ఇంగ్లీష్ అధ్యాపకులు వెంకటేశ్వర్లు డాక్టరేట్ సాధించడం పట్ల కెసి హరికుమార్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం వెంకటేశ్వర్లను అభినందించారు. డాక్టరేట్ పొందిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కళాశాలలో పనిచేస్తూ డాక్టరేట్‌కు ఎంపిక కావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. తనకు సహకరించిన అధ్యాపకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజంలో మాతృ భాషకు ప్రాధాన్యం ఇచ్చినప్పుడే, ఆ సమాజం లో సంస్కృతి, సాంప్రదాయాలు వర్ధిల్లుతాయని తన రచనల్లో ఇంగ్లీష్‌లో ప్రసిద్ధ నవలా కారుడు గుగి చూపించిన విధానాలను పరిశోధన చేశామన్నారు. డాక్టరేట్ పొందిన వెంకటేశ్వర్లు తోటి ఉద్యోగులు అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ పి.గోపాల్ అధ్యాపకులు బి.కృష్ణయ్య, వెంకట రమణ, శ్రీనివాసులు, డాక్టర్ గోపి, వెంకటేశ్వర్లు, సురేష్, ఖాజావలి, సత్యబాబులు అభినందనలు అందజేశారు.

డాక్టరేట్ పొందిన కె.వెంకటేశ్వరులు

చిత్రావతి నదిపై తెగిపోయిన బ్రిడ్జి స్థానంలో వెంటనే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించండి
- సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

శింగనమల నియోజకవర్గ పరిధిలోని యల్లనూరుమండల కేంద్రం సమీపంలో చిత్రావతి నదిపై తెగిపోయిన బ్రిడ్జిను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని రహదారిలో ప్రజల రాకపోకలకు ఆటంకం లేకుండా చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు చిత్రావతి నదిపై నిర్మించిన బ్రిడ్జి పూర్తిగా దెబ్బతినడంతో యల్ల నూరు మండల కేంద్రం నుంచి ప్రజల రాకపోకలు పూర్తిగా స్తంభించి పోయాయి. విషయం తెలుసుకున్న సిపిఐ నాయకులు శుక్రవారం చిత్రావతి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు యల్లనూరు మండల కేంద్రం సమీపంలోని చిత్రావతి నదిపై నిర్మించిన బ్రిడ్జి కొట్టుకుపోయిందని దీంతోనది ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తోందని విచారం వ్యక్తం చేశారు. 10 రోజులుగా యల్లనూరు మండల కేంద్రానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇతర గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇంత జరుగుతున్నా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు సైతం ఏ మాత్రం పట్టించు కోవడం లేదని మండి పడ్డారు. రాష్ట్ర ప్రభు త్వం వెంటనే నదిపై ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. యల్ల నూరు ప్రజలు తాడిపత్రికి వెళ్లాలంటే రైల్వే కొండాపురం మీదుగా వెళ్లా ల్సి వస్తోందని, అనంతపురం రావాలంటే పార్నపల్లి మీదుగా రావాల్సి వస్తోందని అసహనం వ్యక్తం చేశారు. గతంలో పాలకులు చిత్రావతి పరివా హక ప్రాంతంలో ఇసుకను అక్రమంగా త్రవ్వి కర్ణాటకకు తరలించడంతోనే ఈ దుస్థితి ఏర్పడిందని ఘాటుగా విమర్శించారు. ఇదే ప్రాంతం నుంచి టన్నుల కొద్దీ ఇసుక అక్రమ వ్యాపారం జరిగిందని శింగవరం, లక్ష్యంపల్లి గ్రామాల. ఇసుకను అనుమతులకు మించి త్రవ్వు కున్నారని ఆరోపించారు. యల్లనూరు ప్రాంతం నుంచి కోట్ల రూపాయల ఆదాయం ఉన్నా మండల కేంద్రం అభి వృద్ధికి నిధులు ఖర్చు చేయడం లేదని విచారం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని యల్లనూరు రహదారి చిత్రావతిపై శాశ్వత ప్రాతిపదికన ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గం సిపిఐ కార్యదర్శినారాయణస్వామి, స్థానిక రైతులు రామచంద్రారెడ్డి, రమేష్, సుబహాన్, వెంకట నారాయణ, శ్రీరాములు, కృష్ణయ్య, ఓబులేసు, ప్రసాద్, రామాంజి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జిని పరిశీలిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, నాయకులు

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలే..
- పాలకుల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం పరుస్తాం - అక్టోబర్ 14 నుంచి 18 వరకు జాతీయ మహాసభలు - సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

కేంద్రంలో నరేంద్రమోదీ, రాష్ట్రంలో జగన్‌రెడ్డి అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసి వారిని చైతన్య పరుస్తామని ప్రజా ఉద్యమంతో నిరంకుశ పాలనకు చరమగీతం పాడుతామని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో శుక్రవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సిపిఐ రాష్ట్ర 27వ మహా సభల్లో ప్రవేశ పెట్టిన తీర్మాణాలను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తు కార్యచరణ వెల్లడించారు. అటు కేంద్రంలో ప్రదాని నరేంద్రమోదీ 8 ఏళ్లు, ఇటు రాష్ట్రంలో జగన్ 3 ఏళ్లు అధికారంలో ఉన్నారే కానీ ప్రజలకిచ్చిన హామీలు, వాగ్దానాలు ఏ ఒక్కటి అమలు చేయలేకపోయారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రతియేటా 2వేల కోట్ల బడ్జెట్ విడుదల చేయాల్సి ఉండగా ఆ దాఖలాలు ఎక్కడా లేవని దుయ్యబట్టారు. మూడేళ్లుగా సీఎం జగన్ ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తూప్రత్యేక హోదాను అడుక్కోవడమే సరిపోయిందని ఇసుమంతైనా ప్రయోజకత్వం కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. అనంతరం 24వ జాతీయ మహా సభల గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, కార్యదర్శి వర్గసభ్యుడు రాజారెడ్డి, కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, కేశవరెడ్డి, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, ఎపి మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు ఆనంద్, సంతోషకుమార్ పాల్గొన్నారు.

గోడపత్రికలను విడుదల చేస్తున్న సిపిఐజిల్లా కార్యదర్శి జాఫర్

ప్రజల గుండెల్లో వైఎస్ఆర్ స్థానం పదిలం
- శింగనమలలో 13వ వర్ధంతి - ఘనంగా నివాళులు అర్పించిన వైసీపీ శ్రేణులు

శింగనమల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

.ప్రజల సంక్షేమం కోసం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి కోసం వైఎస్ఆర్ అహర్నిశలూ కృషి చేశారని సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్ భౌతికంగా దూరమై 13 సంవత్సరాలు గడిచినా ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా ఉన్నారన్నారు. వైఎస్ఆర్ 13వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహానికి ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం బొమ్మన శ్రీరామిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ఆర్ ప్రజల కోసం చేసిన మంచి పనులు ఎన్నటికీ గుర్తుంటాయని, భవిష్యత్తు తరాలకు కూడా ఆయన మార్గదర్శి అన్నారు. రైతాంగానికి తోడుగా నిలుస్తూ ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108 వాహనాలను సమకూర్చి పేదలకు మెరుగైన వైద్యాన్ని చేరువ చేశారన్నారు. జలయజ్ఞం చేపట్టి అనేక తాగునీటి ప్రాజెక్టులు నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి మండల నాయకులు పట్నం నగేష్, మాజీ మండల కన్వీనర్ చెన్న కేశవు లు, గాండ్ల కార్పోరేషన్ డైరెక్టర్ నర్సయ్య, ఎన్‌వి. నారాయణ, వైసీపీ యువజన నాయకులు భాస్క ర్‌రెడ్డి, బెస్త వెంకట నారాయ ణ, ఇరు వెందుల నారాయణ స్వామి, డాక్టర్ శివశంకర్‌రెడ్డి, వాసు, సలకం చెరువు సర్పం చు ఆదినారా యణరెడ్డి, ఉల్లిక ల్లు సర్పంచు పరం దామ ెండ్డి, చాంద్‌బాషా, శివయ్య, నాగరాజు, బోయ నాగ, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అంతర్జాతీయ స్థాయిలో మెరిసిన సాఫ్ట్‌బాల్ క్రీడాకారుడు జయవర్ధన్‌చౌదరి

ఎస్కేయూ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

గోరంట్ల మండలానికి చెందిన బాచానపల్లి గ్రామస్తుడు వెంకటేషు నాగరత్న మ్మల కుమారుడు జయవర్ధన్‌చౌదరి సాఫ్ట్‌బాల్ క్రీడల్లో విశేషంగా రాణించి అంతర్జాతీయ స్థాయిలో సీనియర్ పురుషుల ఏషియన్ సాఫ్ట్‌బాల్ ఛాంపి యన్‌షిప్‌లో భారతజట్టు తరుపున ఆడి అందరి మన్ననలు పొందుతున్నాడు. సాఫ్ట్‌బాల్ అసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సీఈఓ సి.వెంక టేషులు సహకారంతో అంచలంచలుగా రాణించి, సాఫ్ట్‌బాల్ క్రీడల్లో పట్టు సాధజంచి అంతర్జాతీయ స్థాయిలో ఏషియన్ ఛ్యాంపియన్ షిప్‌లో పాల్గొనే భారత సాఫ్ట్‌బాల్ పురుషుల జట్టుకు ఎంపికయ్యాడు. ఈ విధ:గా ఒక గ్రామీణ క్రీడాకారుడు అంతర్జాతీయ స్థాయిలో రాణించడం చాలా గర్వకారణం అని రాష్ట్ర సాఫ్ట్‌బాల్ సంఘం సీఈఓ సి.వెంకటేషులు ప్రధాన కార్యదర్శి సి.నాగేంద్ర, రాష్ట్ర సంఘం సభ్యులు, అభినందనలు తెలియజే శారు. జయవర్ధన్ తల్లిదండ్రులు వెంకటేష్, నాగరత్నమ్మ మాట్లాడుతూ.. తమ కుమారుడు అంతర్జాతీయ స్థాయిలో సాఫ్ట్‌బాల్ క్రీడ ఆడటానికి ఎంపిక కావడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ, ఈ అవకాశం కల్పించిన ఆర్డిటి సంస్థకు సాఫ్ట్‌బాల్ సంఘ సీఈఓ సి.వెంకటేషులుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జయవర్ధన్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టు తరుపున ఆడటం చాలా ఆనందంగా ఉందని జట్టును ఉన్నత స్థాయిలో నిలవడంలో తాను ప్రత్యేక పాత్ర వహిస్తానని తెలియజేశారు.



జయవర్ధన్‌చౌదరి

ఆకట్టుకుంటున్న గణనాథుడు

ఉమానగర్ యల్ల మ్మగుడి వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడు

దర్శించుకోవడానికి విచ్చేసిన వివిధ ప్రాంతాల భక్తులు

అనంతపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం న గరంలో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా వివిధ రకాల గణనాథుని ప్రతిమలను ఏర్పాటు చేసి విశేష పూజలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఉమానగర్‌లో యల్ల మ్మగుడి వద్ద ఏర్పాటు చేసిన గంటి సుబ్రహ్మణ్య గణేశుడి విగ్రహం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటోంది. గంట కొట్టడానికి స్వయంగా గణేషుడే ఎత్తుకున్నట్లు ఉండటంతో బొజ్జగణ పయ్యనుచూడటానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధికంగా విచ్చేసి స్వామిని దర్శించుకుంటున్నారు.

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ
- పోషకాహార మాసోత్సవాలలో పిడి శ్రీదేవి

మాట్లాడుతున్న ఐసిడిఎస్ పిడి శ్రీదేవి

మానవ హారం ఏర్పాటు చేసిన దృశ్యం

శింగనమల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి శ్రీదేవి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీదేవి హాజరయ్యారు. సిడిపిఓ ఉమాశంకరమ్మ అధ్యక్షతన ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ మాసోత్సవాలు సెప్టెంబర్ 1వ తేది నుంచి 30వ తేది వరకు జరుగుతాయని కచ్చితంగా ప్రతి ఒక్క అంగన్‌వాడీ కార్యకర్త కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. పిల్లలకు పోషకాహారం, విద్యపై శ్రద్ధ, సంరక్షణ, నిర్వహణలో స్త్రీ, పురుష వివక్ష లేకుండా చేయడం, గిరిజన గ్రామాల్లో మహిళలు, పిల్లలకు సాంప్రదాయ ఆహారం అందించడం ముఖ్య ఉద్దేశ్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యునెసెఫ్ కోఆర్డినేటర్ ఎం.నాగేంద్ర, సూపర్‌వైజర్లు హేమలత, భారతి, ధనలక్ష్మి నాగమణి, అన్నపూర్ణ, వాణిశ్రీ, ఎన్ఎన్ఎంలు రామా ంజినేయులు, ఓబులేసు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎరువుల దుఖానాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏడిఏ పద్మలత

రికార్డులను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

వివరాలు తెలుసుకుంటున్న ఏడిఏ పద్మలత

శింగనమల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాయినపల్లి క్రాసింగ్ వద్ద వరసిద్ధి వినాయక, ఎస్ఆర్ అగ్రిసొల్యూషన్ ఎరువుల దుకానాలను శుక్రవారం ఏడిఏ పద్మలత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె దుకాణం నిర్వహకులతో మాట్లాడుతూ.. రైతులకు కచ్చితంగా బిల్లులు ఇవ్వాలని ధరల పట్టిక ఎప్పటికప్పుడు ప్రదర్శించాలన్నారు. స్టాక్ లభ్యత సమాచారం కూడా తెలిపేలా ఉండాలని, కాలం చెల్లిన మందులు అమ్మకం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రిజిస్టార్లను పరిశీలించారు. స్వర్ణభూమి ఎరువుల కర్మాగారానికి వెళ్లి ఆమె దగ్గరుండి పరిశీలించారు. మండల కేంద్రంలోని పిఎసిఎస్ తనిఖీ చేసిరికార్డులను పరిశీలించారు. అనంతరం ఏఓ చిన్నమ్మ మాట్లాడుతూ.. రైతులు కచ్చితంగా పిఎం కిసాన్‌కు సంబంధించిన వేలిముద్రలు పూర్తి చేసుకోవాలని లేకుంటే వారి ఖాతాల్లో డబ్బులు జమా కావన్నారు. ప్రభుత్వం సెప్టెంబర్ 7వ తేది వరకు గడువు పొడిగించిందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సైబర్ అలర్ట్.. అనంతపురం జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మీకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాలలో అకౌంట్లు ఉందా అయితే మీరు జాగ్రత్తగా ఉండాల్సిందేనని జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఒక ప్రకటన ద్వారా ప్రజలను అప్రమత్త ం చేశారు. ఈ మధ్య కాలంలో సైబర్ నేరగాళ్లు ఇటువంటి సామాజిక మాద్యమాల అకౌంట్స్‌ను టార్గెట్ చేసి మోసాలకు పాల్పడుతున్నారన్నారు. కా వున సైబర్ నేరగాళ్లకు ఆ అవకాశం ఇవ్వకుండా చూ సుకోవాల్సిన బాధ్యత ఉందని, దీని కోసం ఈ విధమైన సెట్టింగ్స్‌ను మీ అ కౌంట్స్‌కు చేసుకోవడం ఎంతో ఆవశ్యకమన్నారు. మీ ఫేస్‌బుక్ అకౌంట్‌లో గల సెట్టింగ్స్ అండ్ ప్రైమరీలో సెట్టింగ్స్‌కి వెళ్లి ప్రైమరీకి వెళ్లి ఎవరెవరు మీ పోస్టులను చూడవచ్చు అనే చోట స్నేహితులు మాత్రమే లేదా నేను మాత్రమే చూడాలి అనే విధంగా సెట్టింగ్ ఉంచుకోవాలి, ఎవరెవరు మీ ఫ్రెండ్స్ లిస్ట్ ను చూడవచుచ అనే చోట కేవలం నేను మాత్రమే లేదా స్నేహితులు మాత్ర మే అని పెట్టుకోండి, మీరు ఉంచిన మీ వ్యక్తిగత వివరాలను ఎవరెవరు చూడ ్వచ్చు అనే చోట కేవలం నేను మాత్రమే అని ఉంచాలి. మీ పాస్‌వార్డ్‌ను మీ పేరు లేదా మీ మొబైల్ నెంబర్ లేదా ఇతర వ్యక్తిగత వివరాలతో ఉంచకం డన్నారు. మీ యొక్క అకౌంట్స్‌కు స్ట్రాంగ్ పాస్‌వర్డ్ స్‌ను సెట్ చేసుకోవడం వ ల్ల చాలా వరకు నేరాలను తగ్గించవచ్చన్నారు. ఎవరైనా ఈ విధంగా మోస పోతే సైబర్‌క్రైం లేదా 1930కు ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ పక్కీరప్ప కోరారు.

ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప

ఎస్పీని కలిసిన నూతన అసిస్టెంట్ కలెక్టర్

అనంతపురం క్రైం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెలిల జిల్లాకు అసిస్టెంట్ కలెక్టర్‌గా నూతనంగా విచ్చేసిన ఎస్.ప్రశాంత్‌కుమార్ జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు.

అసిస్టెంట్ కలెక్టర్‌కు పుష్పగుచ్చాలు అందజేస్తున్న ఎస్పీ

అదనపు డిజిపికి స్వాగతం పలికిన ఎస్పీ

అనంతపురం క్రైం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాకు శుక్రవారం విచ్చేసిన రాష్ట్ర బెటాలియన్ల విభాగం, రాష్ట్ర హోంగార్డుల విభాగం అదనపు డిజిపి డాక్టర్ శంకబ్రత బగ్చిని జిల్లా పోలీసు అతిథి గృహంలో జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి మర్యాద పూర్వ కంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

అదనపు డిజిపి శంకబ్రత బగ్చికి పుష్పగుచ్చం అందజేస్తున్న ఎస్పీ

పాముకాటుతో మహిళ మృతి

శింగనమల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని నార్పల మండలం నాయినపల్లి గ్రామానికి చెందిన వడ్డే పెద్దక్క శుక్రవారం తమ గ్రామంలో టమోటా పీకడానికి వెళ్లి పొలంలో కట్ల పాము కరవడంతో వెంటనే తోటి కూలీలు గమనించి ఆమెకు చికిత్స కొరకు శింగన మల మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి 108 ద్వారా తరలించారు. అయితే ఆమెను పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్లు ధృవీకరించారు. ఆమెకు భర్త చిదంబరప్ప, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు బంధువులు పేర్కొన్నారు.

పాముకాటుతో మృతిచెందిన మహిళ పెద్దక్క

పేదవారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి వైఎస్ఆర్ - తరిమెల ప్రదీప్‌రెడ్డి

గార్లదిన్నె, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో వైఎస్ఆర్ విగ్రహానికి వైకాపా మాజీ ఎంపిపి ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి 13వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి తరిమెల ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతాంగాన్ని పండుగ చేసి చూపిం చారన్నారు. నాడు చేసినటువంటి పనులను నేటికీ ప్రజల గుండెల్లో చెరగని ముద్రగా ఉన్నాయన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కనీవిని ఎరుగని జనా ధరణ కలిగినటువంటి వ్యక్తిగా సాధారణ వ్యక్తికి సంక్షేమ పథకానలు అందే విధంగా ఆరోగ్యశ్రీ, ఫీజు రీయెంబర్స్‌మెంట్, జలయజ్ఞం, రైతులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు చిరస్థాయిగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైకాపా నాయకులు

శివాలయం వినయకున్ని దర్శించుకున్న డేగల

శింగనమల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని చిన్నకాలువ వీధి శివాలయంలోని వినాయకుడిని తెలుగు దేశంపార్టీ అనంతపురం పార్లమెంటరీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం వచ్చిన భక్తాదు లకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులో బోయ సుధాకర్, బోయ అంజి, హరి, గోపాల్, నవీన్, మాబూ, కోయగూర పెద్దన్న, దాల్ వీరనారాయణ, ఎరిస్వామి, ఫకృద్దీన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పూజా కార్యక్రమంలో డేగల

అన్నదాన కార్యక్రమం

వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైకాపా నాయకులు

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని 14వ డివిజన్‌లో మల్లాలమ్మ గుడి వద్ద వినాయకుని మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని తేదేపానాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం వినాయకుడికి స్థానిక నాయకులు శ్రీవర్ధన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి తనయుడు యువ నాయకుడు మధుకర్‌చౌదరి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో తేదేపా జిల్లా అధికార ప్రతినిధులు సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్, రాష్ట్ర కార్యదర్శిలు ఆదినారాయణ, వడ్డే మురళీ, అనంతపురం పార్లమెంట్ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీపాదడెంటల్ ఆసుపత్రి డాక్టర్ లక్ష్మిప్రసాద్, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కూచి హరి, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి లక్ష్మినరసింహా, నగర అధ్యక్షుడు మారుతికుమార్‌గౌడ్, మహిళా రాష్ట్రప్రధాన కార్యదర్శి టి.స్వప్న, మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి తేజశ్విని, తెలుగు మహిళ అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి, రాష్ట్ర గొర్రెలు మేకలు కార్పోరేషన్ మాజీ డైరెక్టర్‌శివబాల, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు బొమ్మినేని శివ, అధికార ప్రతినిధి సిరిశాల రాంబాబు, బిసి విభాగం అధికార ప్రతినిధి గంగవరం బుజ్జి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌కు ఘన నివాళులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ ఆర్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతిని పురస్కరించుకుని ఇడుపులపాయలో ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టిఎఫ్ ఫెడరేషన్ వ్యవ స్థాపకుడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి ఓబులేసు, రాష్ట్ర ఔరవా ధ్యక్షులు హెచ్.గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర కోశాధికారి వి.రాజ మోహన్‌రెడ్డి, వైఎస్ ఆర్ కడప జిల్లా అధ్యక్షులు ఇసి.విశ్వనాథ్‌రెడ్డి తదితరులు ఇడుపులపాయలో ఆయన ఘాట్ వద్ద

గడప వద్దకే సంక్షేమ పథకాలు

- వైయస్ఆర్ వర్ధంతి సందర్భంగా గ్రామ గ్రామాన శతకోటి ఘననివాళులు

కుందుర్పి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్తః

.సంక్షేమ పథకాలను గడపవద్దకే అందిస్తున్న ఏకైక ప్రభుత్వము ఇతర రాష్ట్రాలకు అదర ్శంగా నిలుస్తూ మార్గదర్శక ముఖ్య మంత్రి వైస్ జగన్‌మోహనరెడ్డి మాత్రమేనని,యర్రగుంట వైస్ఆర్ వర్ధంతి వేడుకలలో బాగంగా ఘననివాళులు అర్పిస్తూ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి శ్రీమతి కే.వి ఉషాశ్రీ చరణ్ కొనియాడారు.సూర్యోదయానికి ముందే మండల పరిదిలోని వైసిపి నాయకులు ప్రజాప్రతినితులు జడ్పిటిసి బి.రాధాస్వామి వైస్‌యంపిపి బిజి సోమనాథ్ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి మేజర్ పంచాయితి సర్పంచ్ కె.మారుతేశ్వరిరామూర్తి తదితరులు యర్రగుంట గ్రామాన్ని చేరుకొని, సర్పంచ్ ఏఆర్ విశాలాక్షి సింగల్ విండో అధ్యక్యులు ఏఆర్ వన్నూ ర్‌రెడ్డి సా ్థనిక నాయకుల అధ్వర్యంలో గడప గడపకు శ్రీకారం చుట్టారు. మంత్రి ఉషాశ్రీచరణ్ నాయకులతో కలిసి గడప గడపకు వెళ్ళి ప్రతి కుటుం బానికి ఎంత లబ్ది చేకూరుతున్నదో బ్రోచర్సు పరిశీలించడం జరిగి ంది .సచివాలయ గ్రామ వారు ్డ వాలేంటీర్సు రైతు భరోసా కేంద్రాల పని తీరు తెలు కొని సంతృప్తి చెం దింది. సర్పంచ్ ఎఆర్ విశా లాక్షి మంత్రితో ప్రభుత్వ విధా నలపై సంక్షేప థకా లపై ప్రజలలో అవగా హన కల్పి స్తూ ఏళ్ళవేళ అదుబాటులో వుంటున్నామని పేర్కొన్నారు. గతప్ర భుత్వంలో జన్మభూమి కమిటీలతో విసుగెత్తి పోయామని,వైసిపి ప్రభుత్వవిధానాలతో నిశ్చింతగా వున్నామని మంత్రితో అనందం వ్యక్తపరి చారు. బారీగా సర్పంచ్ అన్న దానకార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు - 40 మంది బాలింతలకు ఎంఎల్‌సి ఆర్థిక సాయం

హిందూపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి వేడుకలను వైకాపా నాయకులు పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మహమ్మద్ ఇక్బాల్, ఎంపి గోరంట్ల మాధవ్, వైకాపా నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని పరిగి బస్టాండ్ వద్ద వున్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైఎస్ఆర్ వర్ధంతి సందర ్భంగా ఎంఎల్‌సి ఇక్బాల్ పట్టణంలోని ప్రభుత్వాసు పత్రిలో 40 మంది బాలింతలకు ఆర్థిక సాయాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివకుమార్‌కు అందచేశారు. పరిగి బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎంపి, ఎంఎల్‌సి ప్రజలకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రం ముఖ్యమంత్రిగా రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు, సంక్షేమ పథకాలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు గోపికృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఎంఎల్‌సి, ఎంపి, నాయకులు

ఆర్థిక సాయం అందిస్తున్న ఎంఎల్‌సి

వినాయక నిమజ్జనంలో అనంత జిల్లా ఎస్‌పి పక్కీరప్ప డ్యాన్స్

అనంతపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం బోడాయిపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన వినాయక నిమజ్జనంలో జిల్లా ఎస్‌పి డాక్టర్ పక్కీరప్ప గ్రామస్తులు, డిఎస్‌పి, సిఐతో కలిసి ఆనందంగా నృత్యం చేయడం విశేషం. ఇది చర్చనీయాంశంగా మారింది. సామాజిక మాధ్యమాల్లో ఎస్‌పి నృత్యం చేసిన వీడియో వైరల్ అయింది. వినాయక నిమజ్జనం అంటేనే పిల్లలు, పెద్దలు చిందులు వేస్తూ సంబరాలు చేసుకునే పండుగ. అలాంటి పండుగలో జిల్లా పోలీసు అధికారులు గ్రామస్తులతో కలిసి డప్పు వాయిద్యాలకు అనుగుణంగా చిందులు వేయడం బోడాయిపల్లి గ్రామస్తుల ఆనందానికి అవదులు లేకుండా పోయాయి.

జిల్లా ఎస్‌పి పక్కీరప్ప తాడిపత్రి నియో జకవర్గంలో జరుగుతున్న పలు గణేష్ నిమజ్జనాలను శుక్రవారం పరిశీలించా రు. తాడిపత్రి మండలంలో ఫ్యాక్షన్ గ్రామమైన బోడాయిపల్లిలో గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని తాడిపత్రి డిఎస్‌పి చైతన్య, రూరల్ సిఐ చిన్నపెద్ద్యయ్యలతో కలిసి ఎస్‌పి పక్కీరప్ప పరిశీలించారు. బోడాయిపల్లి గ్రామస్తులు డప్పు వాయిద్యాలకు అనుగుణంగా డ్యాన్స్ చేస్తూ నిమజ్జన కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో ఎస్‌పి పక్కీరప్ప, డిఎస్‌పి చైతన్య, రూరల్ సిఐ చిన్న పెద్దయ్యలతో పాటు డప్పు వాయిద్యాలకు చిందులు వేసి గ్రామస్తుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఫ్యాక్షన్ కారణంగా గ్రామంలో ఏం జరుగుతుందో అంటూ భయపడ్డ ప్రజలు స్వయానా జిల్లా పోలీసు బాస్ తమతో పాటు ఊరేగింపులో పాల్గొని చిన్నపాటి స్టెప్పులతో ఉత్సాహాన్ని నింపడంతో గ్రామస్తులు సంతోషానికి అవదులు లేకుండా పోయాయి.

నిమజ్జనంలో డ్యాన్స్ చేస్తున్న ఎస్‌పి డాక్టర్ పక్కీరప్ప

వివక్షలేకుండా ప్రతిఒక్కరికీ సంక్షమఫలాలు

మంత్రి ఉషాశ్రీచరణ్

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 02 ప్రభాతవార్త,

మండలంలోని అజ్జయ్యదొడ్డి గ్రామంలో గురువారం గడపగడపకు వైసీపి కారయక్రమంలో మహిళా శిశుసంక్షేమ శాఖా మంత్రి ఉషాశ్రీచరణ్ పాల్గొన్నారు.మంత్రికి ఘన స్వాగతం పలికిన సర్పంచ్ ప్రేమ,వేసీపి కార్యకర్తలు.వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమఫలాలు అందిచే కార్యక్ర మంలో భాగంగా మన జగన్ గ్రామ సచివాలయ వ్యవస్తను ప్రవేశపె ట్టారని అన్నారు. అనంతరం గడపగడ పకు వెళ్ళిప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాల తీరును అడిగి తెలు సుకొన్నారు అధికారుల పనితీరు, సచివాలయ ఉద్యోగులు,వాలెంటీరు పని తీరును ప్రజలను అడిగి తెలుసు కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్‌పిటీసి ప్ర భావతి,ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి,కన్వినర్ బపవరాజు,ఏడీసీసి బ్యాంక్ డైరెక్టర్ రామాంజినేయులు,వీరశైవ లింగాయత్ డైరెక్టర్ ప్రసా ద్‌రెడ్డి,వైసీపి జిల్లా ప్రచారకమిటీ కార్యదర్శి అశోక్‌రెడ్డి,డీలర్‌ల సంఘం అధ్య క్షుడు ఎర్రిస్వామి,సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శెట్టిగారి మంజునాథ, నాయకులు పాలబండ్ల చంద్రశేకర్ అన్నిశాకల అధికారులు తదితరులు పాల్గొన్నారు

సమస్యలు తెలుసుకొంటున్న మంత్రి

శ్రీలక్ష్మిదేవి జ్యోతుల ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.తిప్పేస్వామి

గుడిబండ,

సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

గుడిబండ మండల పరిధిలోని కొంకల్లు గ్రామంలో వెలిసిన శ్రీలక్ష్మిదేవి అమ్మవారికి కొంకల్లు, మందలపల్లి, ఎస్.రాయాపురం, పూజారిపల్లి గ్రామాలకు చెందిన భక్తులు జ్యోతుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భూతరాజు, స్థానిక సర్పంచు కవితోబన్న, సింగిల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్, సర్పంచులు డియల్ యంజారేగౌడ్, రంగస్వామి, ఎంపిటిసిలు రామచంద్ర, సుశీల, రత్నమ్మ, వైకాపా నాయకులు శివకుమార్, రమేష్, పాండు, నాలుగు గ్రామాలకు చెందిన ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎం ఉమామోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ 13వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య, జిల్లా గ్రంథాలయ సిబ్బంది, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌కు నివాళులు అర్పిస్తున్న ఎంపి తలారి రంగయ్య

ఇండోర్ స్టేడియంలో టేబుల్ టెన్నిస్ కోర్టును ప్రారంభించిన ఎంపి

వైఎస్ఆర్‌కు నివాళులు అర్పిస్తున్న ఎంపి తలారి రంగయ్య

వైఎస్ఆర్‌కు నివాళులు అర్పిస్తున్న ఎంపి తలారి రంగయ్య

అనంతపురం,

సెప్టెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని ఇండోర్ స్టేడియంలో టేబుల్ టెన్నిస్ కోట్‌ను శుక్రవారం అనంతపురం ఎంపి తలారి రంగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి తలారిరం గయ్యను శాలువాతో సత్కరించి పూల బొకేను అందజేసి శుభా కాంక్షలు తెలియజేశారు.

జనహృదయ నేత వైఎస్ఆర్

- ప్రజల గుండెల్లో ఆయన స్థానం పదిలం - జనం మనస్సు గెలిచేలా వైఎస్ పాలన
- వైఎస్ఆర్ స్ఫూర్తితోనే వైఎస్‌జగన్ పరిపాలన - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ
- పెనుకొండలో వైఎస్ఆర్ 13వ వర్ధంతి వేడుకలు

పెనుకొండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

.ప్రజల షంక్షేమం కోసం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికోసం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అహర్నిశలు కృషి చేశారని అనంతపురం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ పేర్కొన్నారు. వైఎస్ఆర్ భౌతికంగా దైరమైనా 13 ఏళ్లు గడిచినా ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిలో ఉన్నారని, వైఎస్ జనహృదయ నేత అన్నారు. శుక్రవారం వైఎస్ఆర్ 13వ వర్ధంతిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెనుకొండలో నిర్వహించారు. మడకశిర రోడ్డులో ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యేతోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైఎస్ఆర్ ప్రజల కోసం చేసిన మంచి పనులు ఎన్నకటికీ గుర్తుంటాయని అన్నారు. భవిష్యత్తు తరాలకు కూడా ఆయన మార్గ దర్శకమన్నారు. ప్రజల మనసులు గెలుచుకునేలా, పేదల బతుకులు మార్చేలా అనేక నిర్ణయాలను వైఎస్ఆర్ తీసుకున్నారన్నారు. రైతాంగానికి తోడుగా నిలుస్తూ ఉచిత విద్యుత్ అందించా రన్నారు. తండ్రి వైఎస్ఆర్ ఒక్క అడుగు ముందుకు వేస్తే.. తనయుడు జగన్ రెండు అడుగులు ముందుకు వేస్తున్నారన్నారు. వైఎస్ఆర్ స్ఫూర్తితో పేదల బతుకులు మార్చేందుకు, రాష్ట్ర అభివృద్ధికి శక్తి వంచన లేకుండా జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ నాగలూరు బాబు, పట్టణ కన్వీనర్ బోయ నరసింహులు, జడ్పిటిసి శ్రీరాములు, ఎంపిపి గీతా రామ్మోహన్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు కృషారెడ్డి, నగర పంచాయి తీచైర్మన్ ఉమర్ ఫరూక్, వైస్ చైర్మన్ షునీల్ కుమార్, నందిని, జయశం కర్‌రెడ్డి, పొగాకు రామచంద్ర తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

ఆసుపత్రిలో పాలు, బ్రెడ్లు పంచుతున్న ఎమ్మెల్యే

ఈ ఏడాది డిసెంబర్ నాటికి 24 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

ఈ ఏడాది డిసెంబర్ నాటికి 24వేల ఇళ్లనిర్మాణాలు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఈఈలు, డిఈఈలు, ఏఈలతో జిల్లాలో నిర్మితమవుతున్న గృహాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంపై ప్రతివారం జిల్లా కలెక్టర్లతో సమీక్షించడం జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాకు సంబం ధించిన 24వేల ఇళ్లనిర్మాణాలను ఈ ఏడాది డిసెంబర్‌లోపు పూర్తి చేయాలని ఆదేశించారన్నారు. ఆ మేరకు ఈ నెలలో 6005 ఇళ్లను, అక్టోబర్ నెలలో 6996 ఇళ్లను, నవంబర్ నెలలో 7513, డిసెంబర్ నెలలో 5048 ఇళ్లను పూర్తి చేసే లక్ష్యాన్ని కేటాయించామన్నారు. వివిధ స్థాయిలో ఉన్న గృహ నిర్మాణాలను లక్ష్యాల వారీగా పురోగతికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలో మంజూరు చేసిన 67772 గృహ నిర్మాణాలకుగాను 17626 గృహాలకు చెందిన లబ్దిదారులకు మాత్రమే స్వయం సహాయక బృందాల ద్వారా రుణాలు అందజేశారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని లే అవుట్లలో 30 నుంచి 40 శాతం మాత్రమే విద్యుత్ సౌకర్యం కల్పించా రన్నారు. మిగిలిన వాటిలో ఇల్లు పూర్తి అయిన వారికి విద్యుత్ కనెక్షన్లను వెంటనే ఇప్పించాలని ఏపి ఎస్పి డిసిఎల్ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. ఆప్షన్ త్రీ కోరుకున్న లబ్దిదా రులకు సంబంధించిన గృహాలలో 70 36 బిబిఎల్‌లో ఉన్నాయని వాటిని బేస్మెంట్ లెవెల్‌కు తీసుకు రావాలన్నారు. ఈ పనిని రా నున్న మూడు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. పిఎం ఏవై గ్రామీణ్ కింద 5782 ఇల్లు ఇవ్వడం జరిగిందని అందులో ఈ నెలాఖరుకు 5600 ఇల్లు గ్రౌండింగ్ చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి కేశవులు నాయుడు, మున్సిపల్ ఆర్డి పివివిఎస్ మూర్తి, డిఆర్‌డిఏ, మెప్మా పిడిలు నరసింహారెడ్డి, విజయలక్ష్మి, ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ నాగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ఈ ఏహాషాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

రాయలసీమ అభ్యర్థిగా భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మంగళగిరి తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యాలయంలో టీడీజీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ఇన్‌చార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా రాయలసీమ అభ్యర్థిగా భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా నిలబెట్టడం జరిగింది. అదే విధంగా అనంతపురం కర్నూలు, కడప నియోజకవర్గాల నేతలు ఉద్దేశించి మాట్లాడుతూ.. కచ్చితంగా ఈ గ్రాడ్యూయేషన్ అభ్యర్థిని గెలిపించే బాధ్యత నియోజకవర్గాల ఇన్‌చార్జ్ మీద ఉంది, కాబట్టి మీరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో యువత నిరుద్యోగులది ఉపాధ్యాయులది ఓటు నమోదు వేగవం తంచేయాలని ఆ బాధ్యత మీపై ఉందని, తెలుగు యువతపై ఎక్కువభారం ఉంది. కాబట్టి యువతతో నిరుద్యోగులతో ఉద్యోగులతో మమేకమై ఈ దుర్మార్గమైన ప్రభుత్వం చేసుత్న్న అవినీతి రౌడీ ఇజం మితిమీరిపోయింది, నియోజకవర్గాలలో జిల్లాలో సభలు ఏర్పాటు చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగం లేదు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయెంబర్స్‌మెంట్ అందక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అలాంటి కార్యక్రమాల్ని ప్రజ ల్లోకి తీసుకునే విధంగా యువత పనిచేయాలని సందేశం ఇవ్వడం జరిగింది. ఈ పశ్చిమ రాయలసీమ అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డిని గెలుపించుకోవాల్సిందిగా మీ అందరినీ కోరడమైందన్నారు.

రాయలసీమ అభ్యర్థిగా భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని ప్రకటిస్తున్న చంద్రబాబునాయుడు

పేదవాడి గుండె చప్పుడు తెలిసిన ప్రజా నాయకుడు వైయస్

-ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

పేదవాడి గుండె చప్పుడు తెలిసిన ప్రజా నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన అపర భగీరతుడని శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే జొన్నటగడ్డ పద్మావతి అన్నారు.శుక్రవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతిసందర్భంగ ముందుగ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం సింగిల్ విండో కార్యాలయం ఆవరణంలో ఉన్నవైయస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు ప్రజల గుండెల్లో ఆయన స్థానం పదిలం, వైఎస్ఆర్ సూర్తితోనే వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఒక అడుగు ముందుకు వేస్తే వైయస్ జగన్ మరో రెండు అడుగులు ముందుకేసి పరిపాలన సాగిస్తున్నరు.ప్రజల సంక్షేమంకోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికోసం అహర్నిశలు కృషిచేశారు.వైయస్ బౌతికంగా దూరమై 13 సంవత్సరాలు కావస్తున్న ప్రజల గుండెల్లో ఆయన స్థానం చిరస్థాయిగా ఉన్నారు.ప్రజలకోసం చేసిన మంచి పనులు ఎన్నటికీ గుర్తుంటా యన్నారు.భవిష్యత్ తరాలకు కూడ ఆయన మార్గదర్శ కులన్నారు.పేదల బతుకులు మార్చేలా అనేక నిర్ణయాలను వైయస్ఆర్ తీసుకున్నారు. ్తాంగానికి తోడుగా నిలుస్తూ ఉచిత విద్యుత్‌ను అందించారు.వాటితోపాటు ఆరోగ్యశ్రీ 108 వాహనాలను సమకూర్చి పేదలకు మెరుగైయిన వైద్యసేవలు అందించారు. జలయజ్ఞ చేపట్టి అనేక సాగునీటి ప్రాజెక్టులను చేపట్టారు. పేదపిల్లలకు ఉన్నత విద్య అభ్యసించాలన్న ఆలోచన కో ఫీజురీయింబర్స్ మెంట్ పథకాన్ని తెచ్చారు.అనంతరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో వర్ధంతి సందర్భంగ కిమ్స్ సవేరా ఆసుపత్రి వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాఠశాల విద్యా నియంత్రణ పర్యవేక్షణ కమిటి సీఇఒ ఆలూరి సాంబశివారెడ్డి,రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్ హరిత రాజగోపాల్,రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రదాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, నాయకులు రాజశేఖర్‌రెడ్డి,ఎంపిపి సునీత,జడ్పిటీసీ నీలం భాస్కర్, బుక్కరాయసముద్రం సర్పంచు పార్వతి, సింగిల్‌విండో అధ్యక్షులు పెద్దవెం కటరెడ్డి, నాగలిం గారెడ్డి,ముత్యాలు శీనా,పూల నారాయణ స్వామి,శ్రీకాం తురెడ్డి, కాల్వ నారాయణస్వామి, భాస్కర్‌రెడ్డి, మనేరి కొండమ్మ, పరమేష్, బుల్లేనా రాయణస్వామి,బుల్లేరాజ, కల్పనారెడ్డి, చినపరెడ్డి,వైస్ ఎంపిపి-2 లక్ష్మినారాయణ, బయపరెడ్డి, రంగా,పూలరంగా, డీలరు భాస్కర్, చంద్రమోహన్, వరికూటికాటమయ్య, గాంధీనగర్ ప్రసాద్ తోపాటు పలువు రు నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

జగన్‌పాలన దేశ చరిత్రలోనే ఒ సువర్ణాధ్యాయం

- నెరవేరిన వైఎస్సార్ కళ - నేడు కార్యరూపం దాల్చిన ముద్దనూరు నుంచి కోడూరు ఫోరైలైన్ - వైఎస్ వర్ధంతిలో ఎమ్మెల్యే దుద్దుకుంట

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధి, సంక్షేమమే రెండు కళ్ళుగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో జనరంజక పరిపాలన కొనసాగిస్తున్నాడని జగన్ పాలన దేశచరిత్రలోనే ఒ సువర్ణాధ్యాయం అని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధంరెడ్డి స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ కూడలిలో శుక్రవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా ఎంపిపి పర్వీన్‌భాను, జడ్పిటిసి కుర్లి దామోదర్‌రెడ్డి, కన్వీనర్ శ్రీనివాసరెడ్డిలతో కలసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సూ ్పర్తితో ఆయన తనయుడు అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా రంజక పాలన కొనసాగిస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి పంచాయితీ రాజ్ వ్యవస్థలో సమూల మార్పులు చేసి కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందన్నారు. దేశంలో ఏ ముఖ్య మంత్రి చేయని విధంగా అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలిపారన్నారు. 2014 నుంచి 2019 వరకూ రాష్ట్రంలో కరువు కాటకాలు, దుర్భిక్ష పరిస్థితులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు పడ్డారన్నారు. 2019లో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుసి తాగు, సాగు నీటికి ఎటువంటి ఇబ్బందుల్లేకుండా ప్రజలు సుభిక్షంగా జీవిస్తున్నారన్నారు. నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి పరిపాలనలో ముద్దనూరు నుంచి కోడూరు వరకూ ఫోర్ లైన్ నిర్మాణం కోసం కళలు కన్నారని నేడు తనయుడు వైఎస్ జగన్ పాలనలో అది కార్యరూపం దాల్చుతోందన్నారు. ఫోర్ లైన్ నిర్మాణం కొరకు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జీవో జారీ తీసుకువచ్చారని వైఎస్ మరణానంతరం అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రులు రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి, నారా చంద్రబాబునాయుడు ఆజీవోను మరుగన పడేశారన్నారు. ఈ క్రమంలో ముద్దనూరు నుంచి కోడూరు ఫోరైలైన్ విషయాన్ని తాను సిఎం దృష్టికి తీసుకువెళ్లి ఫోర్ లైన్ నిర్మాణం ద్వారా ఈ ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెంది ప్రజల ఆర్థిక వనరులు సమకూరి ముందుకుపోతారని వివరించానన్నారు. దీంతో సిఎం జగన్ స్పందించి ఫోర్‌లైన్ నిరా ్మణం కోసం టెండర్లు సైతం పిలువడం జరిగిం దన్నారు. రూ. 450 కోట్ల తో పులివెందల నుంచి వయా ఓడిసి మీదుగా కోడూరు వరకూ నాలుగు వరసల రోడ్డు నిర్మాణం చేపట్టనున్నా మన్నారు. ఓడిసి, నల్లమాడ, పుట్టపర్తి మండాలలను అనుసంధానం చేస్తూ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో ఎవరూ చేయని విధంగా మం డలంలోని అన్ని గ్రామాలకు సిసి రోడ్లు, తారు రోడ్లు నిరి ్మంచిన ఘనత వైఎస్సార్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో అగ్రి బోర్డు చైర్మెన్ లక్ష్మిరెడ్డి, సింగిల్ విం డో అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, సర్పంచ్‌లు గోవిందు, ఎరికే రామ చంద్రారెడ్డి, రంగారెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు తుమ్మల షామీర్, ఎద్దుల ఆశ్వర్థరెడ్డి, మద్దే రాజునాయుడు, కోళ్ల క్రిష్ణారెడ్డి, వెంకటనారాయణ, రంగారెడ్డి, ఎంపిటిసి గంగు లప్ప, కేశవ, చిన్నప్పయ, ప్రభాకర్‌నాయుడు, నరసింహారెడ్డి, బాలునాయక్, రమేష్, రమణారెడ్డి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

జె.సి ప్రభాకర్‌రెడ్డి త్వరలోనే జైలుకు వెళతారు

- ఎమ్